# వీడియో! భీడియో! వద్దుమన్నాడిక కుటుంబరావు

మహాలక్ష్మికి పచ్చని సంసారాల్లో చిచ్చు పెట్టటమంటే మహాఇష్టం! ఈ మధ్య ఇలాంటి బోజనం దొరకక అవురావురు మంటోంది! తన ఇంటి కెదురుగా ఓ నవయువ జంట దిగేసరికి ఆమె పరమానంద బరితురాలయ్యింది మూడో నాటి నుంచే ప్రదర్శించటం మొదలు పెట్టింది తన బ్రహ్మవిద్యని చూశావా అమ్మాయ్! నువ్వెంత అమాయకురాలివో? మీ ఆయన తాగుతాట్ట ! పేకాడతాడట ! పరస్త్రీలతో కులుకు తాట్ట!నువ్వో ఎచ్చిమాలోకానివి! అతడే దైవమని పాదపూజ చేస్తున్నావు అంది ఆమె తల ప్రేమగా నిమురుతున్నట్టు నటిస్తూ అమె పేరు రాణి!ఆమెకు నమ్మ శక్యంగా లేవు మహాలక్ష్మి మాటలు తాగితే వాసన రావాలిగా? అంది ఈ మద్య కొత్తరకం వక్క పొడి వచ్చిందట బజార్లోకి అదేసుకుంటే అసలు తాగినట్టే తెలియదుట! అని సర్దేశింది మహాలక్షమ్మ అడవాళ్ల దగ్గర కులికి వస్తే పూలవాసన వెయ్యాలిగా? అందిరాణి పిచ్చి తల్లీ! రోజూ రాత్రి నీదగ్గర ఉంటంలా మీ ఆయన? మరేం వాసనేస్తోంది చెప్పు? అదీ అంతే! నని కొట్టి పారేసింది మహాలక్ష్మి పేకాడుతుంటే డబ్బులు తగ్గిపోతుండాలిగా? మరాయన పర్సులో డబ్బులు సరిగానే ఉన్నయ్యే! అనుమానం వెలిబుచ్చింది రాణి ఓసి ఎచ్చికూన! పెళ్ళానికి అనుమానం రాకుండా స్నేహితుడి దగ్గర అప్పు తీసుకుని ఆడి ఉండొచ్చుగా? దాన్ని తోసిరాజంది మహాలక్షమ్మ ఇలా రోజూ అతను లేనప్పుడు పని గట్టుకుని పది రోజులు నూరి పోసేసరికి రాణికి బ్రెయిన్ వాషయి పోయింది రాజా అమె బర్త – అమె కంటికి ఇప్పుడు నయవంచకుడిలా కనిపించసాగాడు ఏదో ఒకదానికి అతనితో కావాలని తగాదా పెట్టుకొని రుసరుసలాడ సాగింది రాణి అంతే కాదు రాత్రి పూట దగ్గరకు రావటానికి కూడా ఒప్పుకోవటం లేదు భార్యలో వచ్చిన ఈ మార్పుకి కంగుతినిపోయాడు రాజా! తనని అతిగా ప్రేమించే రాణి పిచ్చెక్కిన దానిలా ఎందుకు ప్రవర్తిస్తోందో అర్థం కాలేదతనికి ఇక అపుకోలేక అవేదన అణచుకో లేక తన చిన్ననాటి క్లాసుమేటు వీడియో స్టూడియో ప్రొప్రయిటరూ అయిన రాముకి చెప్పుకున్నాడు తనగోడు! నాకు చేతయిన సాయం చేస్తాను డోంట్ వర్రీ ! అన్నాడతను

రాణికి, రాముని పరిచయం చేశాడు రాజా ముక్తసరిగా నమస్తే! అంది ఆ తరువాత కూడా నాలుగయిదు సార్లు ఇంటికి వచ్చాడు గానీ రాజా స్నేహితుడవటం వల్ల రాణి అబిమానం సంపాయించుకోలేక పోయాడతను

ఒకరోజు మధ్యాన్నం మహాలక్షమ్మ పనిగట్టుకుని వచ్చి రాజా మీద అబియోగాల్ని వర్ణించి మరీ చెపుతోంది రాణి మనసు కకావికలయి పోయింది ఏం చెయ్యమంటావు ఎన్నీ ఈ పరిస్థితిలో? అంది తెగ తెంపులు చేసుకుని పుట్టింటి కెళ్ళిపో! తకీమని తిక్క కుదురు తుంది అని సలహా ఇచ్చింది – మహాలక్షమ్మ అలాగేనని తల ఊపి అమెను సాగనంప టానికి బయటకొచ్చే సరికి అక్కడున్న కుర్చీల్లో రాము మరో అతను కూర్చుని ఉన్నారు

అశ్చర్య పోయిన రాణి ఎంతసేపయింది మీ రొచ్చి? అంది ఏదో పలకరించాలిగదాని

జస్ట్ ' ఇప్పుడేనమ్మా! ఓ ఫ్రండ్ ఇంట్లో మారేజి ఫంక్షను ఉంటేను దీంతో వీడియో తీసి భోంచేసి వెడుతూ రాజా మహాశయుడు ఉన్నాడేమో చూసి వెడదామని వచ్చాను అన్నాడు రాము

ఆయనే వేళప్పుడు ఎక్కడెక్కడుంటారో ఆ దేవుడికి కూడా తెలియదు" అంది రాణి వెటకారంగా మహాలక్షమ్మ అమెకేసి ప్రశంసాపూర్వకంగా చూసి తనింట్లోకి వెళ్ళి పోయింది

సరే! వస్తానమ్మా! వాడొచ్చిన తరవాతే వస్తాలే! అంటూ పక్కన తన్ని తీసుకుని వెళ్ళి పోయాడు రాము వాళ్ళ వేపు నిరసనగా చూసింది రాణి

ఆ రాత్రి నిష్కారణంగా రాజాతో తగాదా పెట్టుకుంది నువ్వు జూదగాడివి ! తాగుబోతువి! తిరుగుబోతువి! నీతో నేను కాపరం చెయ్యలేను అని అతన్ని అనేక విదాల మానసికంగా హింసించి తెల్లారగానే ఫస్టు బస్‌కి వెళ్ళి పోయింది రాజా ఎంత బ్రతిమాలినా వినకుండా

హతాశుడయ్యాడు రాజా!

హర్షపులకాంకితురాలయ్యింది మహాలక్షమ్మ!

పరుగు పరుగున వెళ్ళి రామూను కావులించుకుని బావురు మన్నాడు రాజా

డోన్ట్ వర్రీ రాజా! ఇలాంటప్పుడే ధైర్యం చాలా అవసరం ఎందుకయినా మంచిది! మీ యింటిదురుగా మహాలక్షమ్మగారనే పెద్దావిడ ఉంది అవిడ సలహా తీసుకో! రాణి అమెతో బాగానే ఉన్నట్టుండేది అన్నాడు రాము ఏదో అలోచిస్తూ

ఆ సాయంత్రం రాజా అమెదగ్గరికి వెళ్ళి ఏం చెయ్యాలో చెప్పి పుణ్యం కట్టుకో మన్నాడు

అబ్బాయ్! ఒక విషయం చెపుతాను నీకు కోపం రాదుగదా! అంది ఏమిటో చెప్పమన్నాడు రాజా

మీ అవిడ పక్కా తిరుగు బోతు! అంది పక్కలో బాంబు పడ్డట్టుగా అదిరి పడ్డాడు రాజా ఏమిటండీ మీరనేది? అన్నాడు షాక్‌లోనే

ఏం చెప్పను నాయనా? పెద్ద ముండాదాన్ని నాకే సిగ్గేసేది మీ అవిడ బరి తెగించిన తనం చూస్తే నువ్విలా అఫీసుకు వెళ్ళే వాడివా ? ఇలా వచ్చేసేవాడు ఒక ప్రియుడు! గంట తరవాత మరొకడు ! అబ్బ! నా నోటితో నేను చెప్పలేనయ్యా ! హావబావాలబినయించింది

నిజంగానా? తలపట్టుకుంటూ అన్నాడు రాజా

నిజం కాకపోతే నీకెందుకు చెపుతానయ్యా! అక్కడికీ నేను చాలా సార్లు మందలించానబ్బాయ్! బంగారు లాంటి మొగుడుండగా వెలిగారంలాంటి ఈ మిండగాళ్ళెందుకమ్మా తప్పు! తప్పు! అని– నా మాట వింటేనా?! నువ్వు రోజుకో కొత్త అడదానితో పోతున్నావట! అందుకని అమె కూడా అదే పని చేస్తోందట!

నేను రోజుకో అడదానితో నా ? రామరామ! చెవులు మూసుకున్నాడు రాజా

నా మాటలు కాదబ్బాయ్! ఇవి సాక్షాత్తూ మీ అవిడ అన్న మాటలు! పైగా నువ్వు జూదగాడివట! తాగుబోతువట! ఈ సంగతి నాదగ్గర చెప్పుకుని వలవలా ఏడ్చిందనుకో

నేను తాగుబోతునా? జూదమాడతానా హరీ! హరీ? నెత్తిబాదుకున్నాడు రాజా

నువ్వు అలాంటి వాడివి కాదబ్బాయ్! ఆ సంగతి నాకు తెలుసు! అప్పటికీ మీ అవిడతో అన్నాను కూడా! తంపులు పెట్టి కొంపలు కూల్చి సొంపులు చూసే ముండలెవరో నీకు భర్త మీద చెడుగా చెప్పినంత మాత్రాన అవి నమ్మి నీకాపురం చెడగొట్టుకో వద్దని ససేమిరా వినలేదనుకో!

ఇప్పుడు నేనేం చెయ్యాలో చెప్పండి నా కంతా అయోమయంగా ఉంది ప్రాధేయ పూర్వకంగా అడిగాడు రాజా

గుసగుసగా అంది మహాలక్షమ్మ పెద్దదాన్ని నీ బాగు కోరి చెబుతున్నాను వినుకో పచ్చి తిరుగుబోతు నీ బార్యతో ఇక ముందు కాపరం ఎలా చేస్తావు? నలుగురిలో తల ఎత్తుకుని ఎలా తిరగ గలవు? అందుకని నా సలహా ఏమిటంటే నీ భార్య మంచిది కాదని అందుకని వదిలి పెట్టేశానని మీ అత్తమామలతో చెప్పి విడాకులు తీసుకునేట్టు చేసుకో ఆ సంగతి నా కొదిలెయ్ మా తమ్ముడి కూతురుంది పెళ్ళికి రవ్వలడ్డూలా ఉంటుంది! రవ్వల నెక్లెస్‌తో పాటు నీ వళ్ళోవచ్చి పడుతుంది పెళ్ళి చేసుకుంటే గలగల సాగుతున్న మహాలక్షమ్మ వాగ్ధాటికి అనకట్ట పడింది – వచ్చిన రామూని అతని పక్కన ఉన్న మనిషిని చూసి

ఒరే రాజా! నువ్విక్కడున్నావా! త్వరగా రా నిన్ను మంచి వీడియో పార్టీకి తీసుకెడతా నన్నాగా? అన్నాడు రాము రాజా నుద్దేశించి

సరే! వెళ్ళునాయనా! మళ్ళీ మాట్లాడుకుందాంలే ఈ సారి నేనే నీదగ్గరకు వస్తాను అంది మహాలక్ష్మి రాజా స్వయంగా తన ముగ్గులోకి వస్తాడని ఊహించలేదామె అందుకే ఆమెకి పరమాన్నం తిన్నంత పరమానందంగా ఉంది

ఒరేయ్! వీడియో ఎక్విప్‌మెంటు అంతా సరిగా ఉందా? మనం వెళ్ళేచోట బాగా తియ్యాలి అన్నాడు రాము అతనితో వచ్చినతనితో

తలూపాడతను

రామూతో కలిసి వెడుతున్న రాజాకి అంతా కన్‌ఫ్యూజన్‌గా ఉంది కొంతదూరం వచ్చాక-

ఎక్కడికీ హడావుడి? మహాలక్ష్మి ఏం చెప్పిందో చెప్పనిస్తావా లేదా? అసహనంగా అన్నాడు రాజా

అదంతా తరవాత! ముందునన్ను మీ ఆవిడదగ్గరికి తీసుకెళ్ళు అన్నాడు రాము- రాజాని తొందరపెడుతూ

ఎందుకు? క్వశ్చన్ మార్కు ముఖం పెట్టాడు రాజా

అడ్డు చెప్పకు! ముందు చెప్పింది చెయ్! చికాకు పడ్డాడు రాము రాజా, రాము అతని మనిషి కలిసి రాణీ వాళ్ళ యింటికి వెళ్ళే సరికి రాత్రి ఎనిమిది గంటయ్యింది ఇంటిల్లిపాదీ టి వి చూస్తున్నారు

రాజాని చూడగానే మామగారి ముఖం మటమటలాడింది అత్తగారు మిర్రి మిర్రి చూసింది రాణీ ఛీత్కారంగా చూసి మరో గదిలోకి వెళ్ళిపోయింది

వాతావరణం భరించరానంత టెన్షన్‌లో ఉంది

ఏమనుకున్నారో ఏమో కొంచెం తేరుకుని రండి అల్లుడు గారూ! అన్నాడు రాజామామగారు అతనితో పాటు రామూని అతని మనిషిని కూడా ఆహ్వానించారు

రాము – రాజా మామగార్ని డైరెక్టుగా అడిగేశాడు మీకు టి వి తో పాటు వి సి పి గానీ వి సి ఆర్ గానీ ఉందా అని

వి సి పి – ఉందన్నాడాయన

అంతే! ఒక్క గంతేశాడు రామూ లోపలికి చటుక్కున టి వి ఛానలుని డిస్కనెక్టు చేసి తమ వెంట తెచ్చిన వీడియోలోని కాసెట్టుని తీసి ఫిట్ చేసి వి సి పి ఆపరేట్ చేస్తూ అరిచాడు రాజా! నువ్వు మీ ఆవిడ మీ అత్తగారు మామగార్లు త్వరగా వచ్చి చూడండి! ఆ తరువాత నన్నేమన్నా అనదల్చుకుంటే అనండి ఒకే”

టి వి స్క్రీను మీద రాణీ మహాలక్ష్మిలు కనుపిస్తున్నారు వారి మాటలు వినిపిస్తున్నాయ్ రాజాతో పాటు అతని అత్తమామ లిద్దరూ ఆ బొమ్మలు చూస్తూ ఆ మాటలు వింటూ విస్తు



పోతున్నారు

రాజా' బెల్లం కొట్టిన రాయిలా ఇంకా ఇక్కడే ఉన్నావా? వెళ్ళు! మీ ఆవిణ్ణి రెక్క పుచ్చుకు లాక్కొచ్చి టి వి స్క్రీను ముందు కూర్చో పెట్టు' ఆజ్ఞాపించాడు రాము

అసలీ గందర గోళానికి కారణ మేమిటో తెలుసుకోవాలని తనంతట తానే వచ్చి టి వి చూడసాగింది రాణి చూస్తున్న కొద్దీ ఆమె ముఖం పాలిపోవటం గమనించాడు రాజా

ఏదో మాట్లాడబోయింది రాణి మధ్యలో ఆగమ్మా! అంతా అయ్యేంతవరకూ నోరు మెదపవద్దు ఇంకా ముందు చూడు నీకు కన్నుల విందు! నవ్వుతూనే వారించాడు రాము

ఈసారి టివిస్క్రీనుమీద రాజా అతనికి దుస్సలహా ఇస్తున్న మహలక్ష్మి కనుపించారు వారి మాటలు వినిఎంచ సాగాయి

అమ్మ! దొంగముండో! మా వారి గురించి ఈ తప్పుడు మాటలన్నీ చెప్పింది నువ్వు కాదూ! పైగా ఆయనకి ఇవన్ని నేనన్నట్టు చెపుతున్నావా? తగుదునమ్మా అంటూ మీ తమ్ముడి కూతుర్నిచ్చి ఆయనకి పెళ్ళి చేస్తావా? తనకు తెలియకుండానే పైకనేసింది రాణి పశ్చాత్తాపంతో ఆమె మనసు దహించుకు పోతోంది

అయిపోగానే కాసెట్ తీసేశాడు రాము ఇప్పుడేమంటావు చెల్లెమ్మా? జూదగాడు తాగుబోతు తిరుగుబోతు అయిన నీ శ్రీ వార్ని ఉరఫ్ మా బావగార్ని ఏలుకుంటావా? గాలి కొది లేస్తావా? ఉడికించాడు

నన్ను క్షమించండన్నయ్యా! తంపులు విని కొంపకు నిప్పెట్టుకో బోతున్న నన్ను మీ వీడియో తో కళ్ళు తెరిపించారు నా సంసారాన్ని నిలబెట్టారు మీ రుణం ఏం చేసినా తీరదు- ఏమండీ? నన్ను క్షమించరూ! అనవసరంగా మీ మీద అభాండాలు వేసి అభాసు పాలయ్యాను అంటూ రాజా పాదాల మీద పడపోయింది రాణి

రాజా అత్త మామలు కూడా అమ్మాయి తొందర పాటుకి ఎంత గానో నొచ్చుకుని మన్నించమని

# వీడియో! ఛీరియో!

వేడుకున్నారు రాజాని

రాణిని లేవనెత్తి భుజం మీద చెయ్యేసి తడుతూ అన్నాడు రాజా రామూ! ప్రాణస్నేహితుడవైన నీ మేలు జన్మ జన్మలకీ మర్చిపోలేను'

ఇట్సాల్‌రైట్! డోంట్ వర్రీ! అన్నాడు రాము తేలిగ్గా నవ్వేస్తూ

అది సరేగానీ- మా ఆవిడ నేను మహలక్ష్మి చూడకుండా వీడియో ఎలా తీశావోయ్? ఆశ్చర్యంగా అడిగాడు రాజా అందరికీ కుతూహలంగానే ఉంది వినాలని

ఆ ఘనత నాది కాదు మా వాడు వీడిది ప్రశంసా పూర్వకంగా అతని వీపు తట్టాడు రాము

నేను మిలిటరీలో పన్జేసే వాడినండయ్యా ఇంతకుముందు అక్కడ శత్రువుల్ని – వాళ్ళ రహస్య స్థలాల్ని – వాళ్ళకేమాత్రం అలికిడి తగల కుండా వీడియో తియ్యటంలో మాకు ప్రత్యేక మైన శిక్షణ ఇచ్చారు అదిప్పుడు ఒక కాపరం నిలబెట్ట టానికి పనికి వచ్చింది! ఒకసారి ఎక్కడినుంచో వీడియో తీసి వస్తున్నట్టుగా నటించి అమ్మాయిగార్ని ఆ తంపుల మారి తద్దినమ్మ గార్ని – తీశాం రెండో సారి మరో చోట వీడియో తీయటానికెడుతున్నాం రమ్మన మన్నట్టుగా వచ్చి రాజా బాబుగార్ని ఆ తద్దినమ్మ గార్ని వీడియో తీసేశాం ఎప్పటి కప్పుడు మూమెంట్స్ వాచ్ చెయ్యటం సరైన టైములో వీడియో నా చేత తీయించటం చివరి వరకూ అందర్నీ సస్పెన్సులో ముంచి ఇప్పుడు సంతోషంలో తేల్చటం ఇదంతా మా బాస్ రామూగారి ప్లాను! అంటూ ముగించాడతను


అందరూ రామూని అతని మనిషిని ఎంతగానో మెచ్చుకున్నారు

అందరికీ మంచి విందు ఈ పూట! డిక్లేర్ చేసింది రాణి తల్లీ కూతుళ్ళిద్దరూ కిచెన్ సెక్షన్‌కి వెళ్ళి పోయారు

రేపు దాని సంగతి! అన్నాడు రాము

ఆ మహలక్ష్మి సంగతేనా? ఎలా అత్రుతగా అడిగాడు రాజా

సింపుల్! రేపు మీ ఇంటికి వెళ్ళి వి సి పి లో ఈ కాసెట్ ప్లే చేసి టి వి లో ఈ తంపుల సినిమా చూపిద్దాం దిగ్రేట్ మహలక్ష్మికి – కొత్త రకం సినిమా వచ్చింది చూద్దురుగాని రండి అని చెల్లెమ్మతో ఆహ్వానింప జేసి ఇక చూడు మొదటి ఘట్టం చూడగానే వీడియో! ఛీరియో! అంటూ కథాకళి చేస్తూ సూర్యకాంతంలా పారిపోక పోతే నా పేరు రాము కాదు పాము అని మార్చుకుంటాను అన్నాడు ఉత్సాహంగా □




## ప్రభవ ప్రభ

స్వాగతం స్వాగతం
ప్రభవకు అరవై
ప్రభలతో స్వాగతం
నీ ఆరు పదుల పండుగ
మార్చి 30 వ రోజు

చాలా మంచి రోజులకు
ముందు రోజు కావాలి
సంతోషం సంబ్రమం

నిన్న నీవు పెద్ద
నేడు నీవు చిన్న
అరవై ఏళ్ల నాటి
మాటలకు నేటి
చేతలకు లేదు సామ్యం

ఇప్పటి గమ్యం శూన్యం
వేపపువ్వు దొరికింది ఇంకా
ఏలికలు వేయలేదు సుంకం

బెల్లం అల్లం మామిడి
చింతపండు పెరిగాయి
గత కాలము మేలు
వచ్చు కాలము కంటెన్
గత అనుబవాల సమీక్షకు
సమయం ఈ కాలం
చాలదు అయినా అవి
ఎవరికి జ్ఞాపకం?

ఆహారం వ్యవహారం
అన్నీ మార్పులు
వేషం బాష అన్నీ
చేర్పులు కూర్పులు

మళ్ళీ నీవు వచ్చావు
మంచి రోజులు
వస్తున్నాయని
ఆశపెట్టుకున్నాం
ఆశలు పండించి
ధాన్యరాసులు వడ్డించు
ప్రబవా నీకు స్వాగతం
అందరం గత మెంతో
మన కీర్తి గలవాళ్లం

–ఎం ఎస్ ఎం